**Eenadu**

# ఏకీకృత సర్వీసులు అమల్లోకి వస్తే
# ఖాళీ పోస్టుల భర్తీకి మార్గం

ఈనాడు– హైదరాబాద్: విద్యాశాఖలో ఏకీకృత సర్వీసుల సాధన దిశగా రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ పూర్తయితే.. ప్రభుత్వ విద్య బలోపేతానికి అవకాశం కలగనుంది. 1998 నుంచి సమస్యగా మారిన ఏకీకృత సర్వీసుల సాధనకు సంబంధించి ప్రభుత్వ పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల సర్వీసులను పాత తేదీల నుంచి (రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్) ఏకీకృతం చేయడానికి అభ్యంతరంలేదని రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు మంగళవారం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. దీర్ఘకాలంగా ఈ సమస్య పరిష్కారం కానందున విద్యా శాఖలో పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. తాజాగా కనిపించిన పురోగతి కొనసాగి ఉమ్మడి సర్వీసు రూల్స్ అమల్లోకి వస్తే ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేసేందుకు మార్గం సుగమం అవుతుంది.